
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 219 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.06.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# భారత ఎగుమతిదారులకు గడ్డుకాలం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: అమెరికా సామ్రాజ్రవాదంతో పశ్చిమాసియా అట్టుడికిపోవడంతో భారత ఎగుమతిదారులు ఊహించని నష్టాలను చవి చూస్తున్నారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ చేస్తోన్న మారణకాండ ఎగుమతి రంగాన్ని కుదేలు చేస్తోంది. ముఖ్యంగా రంజాన్ మాసంలో భారీ లాభాలను ఆశించిన బియ్యం, పండ్లు, కూరగాయల ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. హర్ముజ్ జలసంధి మూతపడటంతో రవాణా ఖర్చులు రెట్టింపు అయ్యాయి. దీనివల్ల ఎగుమతి ఒప్పందాలన్నీ ఆర్థికంగా భారంగా మారాయి. మరోవైపు విమాన రవాణా చార్జీలు 40 శాతం మేర పెరిగాయి.



గల్ఫ్‌దేశాల విమానాశ్రయాలు మూతతో పాడైపోతున్న కూరగాయలు

గల్ఫ్ దేశాల విమానాశ్రయాలు మూతపడటంతో బెండకాయ, సొరకాయ, బేబీ కార్న్ వంటి త్వరగా పాడైపోయే వస్తువుల ఎగుమతులు నిలిచిపోయాయి. దాదాపు 3,000 కంటైనర్లు ముంద్రా, కాండ్లా రేవుల్లోనే పేరుకుపోగా, నిల్వ ఛార్జీలు భారంగా మారుతున్నాయి. యూరప్, అమెరికాకు వెళ్లాల్సిన సరుకు కూడా ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంతో ప్రయాణ సమయం 45 రోజులకు పెరిగింది. ఫలితంగా సరుకు నాణ్యత దెబ్బతిని ఆర్డర్లు రద్దయ్యే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. వేల కోట్ల రూపాయల చెల్లింపులు నిలిచిపోయే అవకాశం ఉండటంతో ప్రభుత్వ జోక్యం లేకపోతే అనేక ఎగుమతి సంస్థలు దివాలా తీసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు.

పడిపోయిన బియ్యం ధరలు..

గత 72 గంటల్లోనే బాస్మతి బియ్యం ధరలు దేశీయ మార్కెట్లో 7-10 శాతం మేర పడి పోవడంతో ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎగుమతి రవాణా ఖర్చులు 20 శాతం పెరగడమే కాకుండా నౌకల ఇంధన ధర టన్నుకు 520 నుంచి 580 డాలర్లకు చేరడం, యుద్ధ రిస్క్ కారణంగా ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారమవ్వడంతో ఎగుమతిదారుల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైంది.

విదేశీ వాణిజ్యం దెబ్బతినే ప్రమాదం

నౌకలు రద్దయినప్పుడు లేదా సరుకు నిలిచిపోయినప్పుడు పోర్టుల్లో వసూలు చేసే స్టోరేజ్, డెమరేజ్ చార్జీలను వెంటనే మాఫీ చేయాలని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ (ఐఆర్ఈఎఫ్) కేంద్రాన్ని కోరింది. అదే విధంగా కోవిడ్ సమయంలో ఇచ్చిన విధంగానే వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, బ్యాంకింగ్ వెసులుబాటు కల్పించాలని డిమాండ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వేల కోట్ల రూపాయల విదేశీ వాణిజ్యం దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# కుమ్మెర ఘటనపై ధర్నా ఉద్రిక్తం

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామానికి చెందిన రజక, దళిత కుటుంబంపై దాడి, రెండు నెలల పసిపాపను హత్య చేసిన పెత్తందారులను అరెస్ట్ చేయాలంటూ రజక, దళిత, సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గురువారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమకారులు ధర్నా చేపట్టారు. ఆ గ్రామ సర్పంచ్‌ను, పెత్తందార్లను అరెస్ట్ చేయాలనీ, స్థానిక ఎస్ఐ, సీఐ, డీఎస్పీని అరెస్ట్ చేయాలనీ, తమకు న్యాయం చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్లకార్డులు, బ్యానర్‌ను ప్రదర్శించారు. కొద్దిసేపటికే అక్కడ్నుంచి సచివాలయం వైపు బయలుదేరేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో నిరసనకారులు పోలీసులను ఛేదించుకుంటూ సచివాలయం వైపు వేగంగా నడిచారు. మరికొద్ది మంది అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనను కొనసాగించారు.రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.ఆశయ్య, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు కె.ఎన్.ఆశాలత తదితరులు పెద్ద సంఖ్యలో సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం పార్కింగ్ వైపు ఉన్న గేటుకు సమీపంలోకి నిరసనకారులు రాగానే పెద్ద సంఖ్యలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడే బైఠాయించిన నిరసనకారులు రెండు నెలల పసిపాపను చంపినా న్యాయం చేయరా అంటూ నిలదీశారు. వారిని బలవంతంగా అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో నిరసనకారులు ప్రతిఘటించారు. న్యాయం కోసం వచ్చిన తమనెందుకు అరటటస్ట్ చేస్తారంటూ అక్కడే కూర్చుండిపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని అరెస్ట్ చేసి వాహనాల్లోకి ఎక్కించారు. అక్కడ్నుంచి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.అయితే వాహనాల్లోకి ఎక్కించిన తర్వాత కూడా పలువురు ఉద్యమకారులు క్రిందికి దిగి తమ నిరసన మళ్లీ కొనసాగించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒకటికి రెండు సార్లు బలవంతంగా అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి



అనగంటి వెంకటేష్‌తో పాటు ఒకరిద్దరు పోలీసులను ఛేదించుకుని సచివాలయం గేటుకు అత్యంత సమీపంలోకి వెళ్లగా అక్కడి నుంచి పోలీసులు బలవంతంగా తీసుకొచ్చి వాహనాల్లోకి ఎక్కించారు. కూర్చున్న వారిని అరెస్ట్ చేస్తుండటంతో ఉద్యమకారులు మండుటెండల్లో రోడ్డుపైనే పడుకుండిపోయారు. అనంతరం వారిని కూడా పోలీసులు ఎత్తుకెళ్లి వాహనాల్లో తీసుకెళ్లారు. ఒక వైపు ఉద్యమకారులను అరెస్ట్ చేసి తరలిస్తుంటే మరికొంత మంది సచివాలయం ముట్టడికి రావడంతో దాదాపు గంట సేపు ఉద్యమకారులు రావడం, వారిని అరెస్ట్ చేయడంతో ఆ ప్రాంతం వియ్ వాంట్ జస్టిస్ నినాదాలతో మారుమోగింది.ఐద్వా రాష్ట్ర నాయకురాలు కె.ఎన్.ఆశాలత, మరో ఇద్దరు మహిళలతో సచివాలయం ముందు చాలా సేపు బైఠాయించారు. పోలీసుల అక్కడ నుంచి లేవాలని కోరినప్పటికీ వినిపించుకోలేదు. పసిపాప చావుకు కారకులైన వారిని అరెస్ట్ చేసి న్యాయం చేసే వరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమంలో పోలీసులు రెండు, మూడు దశల్లో వచ్చిన నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అరెస్ట్ చేస్తూ తరలించారు. సచివాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు స్కైలాబ్ బాబు, కోట రమేష్, మూడ్ శోభన్, గుమ్మడిరాజు నాగరాజు, దామెర కిరణ్, దశరథ్, పవన్, శ్రీనివాస్, గోపాల్, మల్లేష్, బాలకృష్ణతో పాటు రజక సంఘాల ఐక్య కార్యాచరణ పరిరక్షణ కమిటీ నాయకులు పైళ్ళ ఆశయ్య, జూపల్లి రాజశేఖర్, కొత్తకొండ్ల శ్రీలక్ష్మి, పాల్గొన్నారు.


# అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో...మార్చి 10 న మెగా జాబ్ మేళా.....జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ా అదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.... అదిలాబాద్ జిల్లా పోలీస్ ల ఆధ్వర్యంలో.... మార్చి 10 తేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళా కు పలు ముఖ్య పట్టణాల నుండి వివిధ కంపెనీల నుండి... ప్రతినిధులు రాబోతున్నారని... నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని... జాబ్ మేళా లింక్ ను జిల్లాలోని ప్రతి స్టేషన్ పరిధిలో ఆ స్టేషన్ల ఎస్ఐల ద్వారా, పోలీస్ సిబ్బందిచే, పత్రికల ద్వారా,ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని... జాబ్ మేళా లింక్ ఓపెన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని, మార్చి 10 తేదీన మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ వెంట తీసుకుని రావాలని... ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు ఇంత చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సంపాదించి వారి వారి కుటుంబ పరిస్థితిని మార్చుకునేందుకు చక్కటి వేదిక అని ... ఆదివాసి సంఘాల నాయకులు, గ్రామాల పటేళ్లు ,పెద్దలు ఈ జాబ్ మేళా పై దృష్టి సారించి వారి వారి గ్రామాలలోని నిరుద్యోగ యువతీ



యువకులను జాబ్ మేళాకు వచ్చేలా చేయాలని... జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు.

# జయిభవ విజయీభవ 2.0 పోస్టర్ ఆవిష్కరణ






ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చ్ 5 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో, తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ జగిత్యాల జిల్లా జై భవ విజయీభవ 2.0 పోస్టర్ ను ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి , సి ఆర్ పి లు ఆవిష్కరించారు ,ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రూపొందించిన పదవ తరగతి పరీక్షలకు పంచ సోపానాలు ్రాూపూాజుూ ను విద్యార్థులకు అందించారు .పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదవాలని శారీరక ,మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్ ,బయట ఫుడ్ తీసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని ఒత్తిడిని జయించడానికి ఉదయము ప్రతినిత్యం వేకువజామున లేచి యోగ ప్రాణాయామం చేయాలని సూచించారు, పూర్వ ప్రశ్నాపత్రాల సాధన చేయాలి, ఒత్తిడికి దూరంగా ఉండాలి ,రాత నైపుణ్యం గురించి ప్రశ్నాపత్రాన్ని బాగా చదివి అర్థం చేసుకొని ప్రశ్నలకు అనుగుణంగా సమాధానాలు చక్కటి రాతతో కామ, చిహ్నలు పాటిస్తూ లోపాలు లేకుండా సైడ్ హెడ్డింగ్స్ రాస్తూ, పాయింట్ల వారీగా స్పష్టంగా రాయాలని తెలిపారు, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల పెద్దలపట్ల, వినయ విధేయతలు కలిగి ఉండాలని , గురువు చెప్పిన మాటలు , తల్లిదండ్రుల మాటలు ఆచరించి మంచి పౌరులుగా ఎదగాలని, గురువులను, పెద్దలను గౌరవించి కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండాలని సూచించారు, చదవడం అనేది ఒక అలవాటుగా మార్చుకొని కష్టపడే తత్వాన్నీ ఇష్టంగా పెంచుకోవాలని, మంచితనాన్ని సమాజం పట్ల బాధ్యతను పెంచుకోవాలని, కోరిక పట్టుదల, నమ్మకం, శ్రమ, అనే ఆయుధాలతో పదవ తరగతి పరీక్షలో అత్యున్నత ప్రమాణాలతో ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండారి మధు,జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కోదండపాణి ,సి ఆర్ పి జంబుక రాజేందర్, విద్యార్థులు ఉపాధ్యాయ, బృందం పాల్గొన్నారు

# ఉపాధి హామీ పై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలి. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.





జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 05: జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైనది గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం ఇవ్వాలి. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలి . గ్రామాల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పటిష్టంగా అమలుచేయాలని ,గ్రామంలో చెత్త సేకరణలో తడి పొడి చెత్త వేరుగా చేసి ప్రజల నుండి తీసుకోవాలి, తద్వారా గ్రామంలో కంపోస్టు ఎరువు తయారు అవుతుంది. గ్రామానికి లాభం చేకూరుతుంది. గ్రామంలో ప్లాస్టిక్ వేరుచేసి ఇవ్వడం ద్వారా రీసైక్లింగ్ చేసే అవకాశం ఉంటుంది అని,చెత్త తో పాటే ఇవ్వడం వల్ల కరగదు అని అన్నారు.గ్రామాల్లో వేసవి సమయంలో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు చెట్ల పరిరక్షణకు ప్రాముఖ్యత ఇస్తూ నీటితడులు అందించాలి. ప్రతి వారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించి నిలువ నీటిని శుభ్రం చేయడం ద్వారా రోగాలు రాకుండా,దోమలు పెరగకుండా చూడవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం రూపొందించిన అంశాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ అధికారుల ద్వారా సమన్వయం చేసుకొని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తుందని తెలంగాణ రాష్ట్రానికి 40 శాతం ఇస్తుందని హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే మనకు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్చి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని అట్టి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వాసవి,సూపరిండెంట్ శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ విజయ్ ,=ఔా ాాజు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ వినయ్,హౌసింగ్ఏఈ భార్గవ్ ,సర్పంచులు మహేష్,గంగాధర్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాలన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలనీ, మండల, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జెడ్పి సీఈవో రవీందర్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి తనయుడి వివాహం: ప్రత్యేక ఆకర్షణగా 'పాదయాత్ర' బంధువులు!



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య - సాక్షిల వివాహ వేడుకలో ఒక అపురూప ఘట్టం చోటుచేసుకుంది. రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీల మధ్య.. నాడు భట్టి విక్రమార్కతో కలిసి అడుగులేసిన సామాన్య ఆదివాసీ మహిళలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అడవి బిడ్డల అనుబంధం

గత ఎన్నికలకు ముందు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క గారు ఆదిలాబాద్ జిల్లా బోథ్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో వీరంతా భాగస్వాములయ్యారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

జైనూర్ మండలం బూసిమెట్ట కు చెందిన వాలే లక్ష్మీబాయి, డాకూర్ రుక్మబాయి, దుర్గ సిందు, ?ఉట్నూరు మండలం దేవగూడకు చెందిన

మరప గంగుబాయి, సుమన్ బాయి, సీడం లక్ష్మీబాయి.

వీరంతా పాదయాత్ర ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, ఎండ తీవ్రతకు భట్టి గారు అలసిపోకుండా, ఆయనకు ఆరోగ్యం దెబ్బతినకుండా తమ సంప్రదాయ ఆదివాసీ పానీయాలను అందించి ఆత్మీయతను చాటుకున్నారు.

మరువని కృతజ్ఞత.. పెళ్లి పీటలపై గౌరవం

పదవులు వచ్చినా పాత మిత్రులను మరువని భట్టి విక్రమార్క గారు, తన కుమారుడి వివాహానికి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

వివాహ వేడుకకు హాజరైన ఆ ఆదివాసీ మహిళలను భట్టి దంపతులు ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

కేవలం అతిథులుగా మాత్రమే కాకుండా, వారికి వివాహ వేదికపైనే ప్రత్యేక స్థానం కల్పించి కూర్చోబెట్టడం అందరినీ ఆకట్టుకుంది. రాజకీయాల్లో మానవ సంబంధాలకు, కృతజ్ఞతకు ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'ను ఆదిలాబాద్ పట్టణంలో విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష .


సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనుష




సమావేశానికి హాజరైన అదిలాబాద్ మున్సిపల్ అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. శుక్రవారం నుండి పట్టణంలోని 49 వార్డుల సందర్శన ప్రారంభమవుతుందని, అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కాలనీల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని, ప్రజల చెంతకు పాలనను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్, ఆర్వో కల్యాణ్, మేనేజర్ స్వామి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష
### ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం


ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్, మార్చి 5: పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం (మార్చి 6) ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు నెరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్పెషలిస్ట్ క్యాంపును ఆయన ప్రారంభిస్తారు. అనంతరం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే సన్నాహక సమావేశంలో పాల్గొంటారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ఆయా జిల్లాల ఐడీఓసీల నుంచి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు.

పర్యటన వివరాలు:

మధ్యాహ్నం 1:55 గంటలకు: ఆదిలాబాద్ మహాలక్ష్మివాడలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు: సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అదనపు డార్మిటరీ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు: బేల మండలం ధోప్తాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన మున్సిపల్ చైర్మన్

### ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తో వెళ్లి ప్రముఖులతో భేటీ
### డిప్యూటీ సిఎం భట్టికుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్


ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో కలిసి బట్టి విక్రమార్క కుమారుడు పెళ్లిలో పాల్గొన్న బైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి


బిజెపి అగ్ర నాయకులను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రే

హైదరాబాద్ మార్చ్ 5 అమృత్ తెలంగాణ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెంట మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి వెళ్లి పలువురు ప్రముఖులను కలిశారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో మర్యాద పూర్వక భేటీ కావడం తో మున్సిపల్ చైర్మన్ ను వారు శాలువా తో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీదేవి ని కలిశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకలకు హాజరయ్యారు.. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ లు భైంసా పట్టణ అభివృద్ధి కి కావాల్సిన నిధులు, ఇతర అంశాలను మంత్రులకు వివరించారు.. మున్సిపల్ చైర్మన్ హోదాలో మెదటి సారి తుమొల్ల దత్తాత్రి ఎమ్మెల్యే తో వెళ్లి పలువురిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది..

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.





జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 05: అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి లింగం ప్రణీత దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ముఖ్య అతిథిగా హాజరై కొత్తపల్లి లింగం ప్రణీత కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కానుకగా చీర ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మెన్ కొలుగురి దామోదర్ రావు సర్పంచ్ శీలం సురేందర్,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, ఎంపీఓ వాసవీ,కార్యదర్శి అజయ్, మాజీ సర్పంచ్ లు ప్రభాకర్ మల్లేశం,సర్పంచ్ లు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్,మాజీ ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,అర్బన్ మండల,గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## తోటి కార్మికుడి కుటుంబానికి రూ.30 వేల సాయం అందించిన మెట్ పల్లి పెయింటర్స్ యూనియన్

### -భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు చేయించుకోవాలి -- జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు: ఏశమేని గణేష్

మెట్‌పల్లి అమృత్ తెలంగాణ మార్చి 05: పట్టణానికి చెందిన బుర్ర శ్రీనివాస్ గౌడ్ పెయింటర్‌గా జీవనోపాధి పొందుతూ ఉండేవారు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మరణించగా, మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్, పీఓపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. యూనియన్ సభ్యులు కలిసి రూ.30,000 నగదును ఆయన భార్య బుర్ర కవితకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఏశమేని గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు చేయించుకోవాలని సూచించారు. లేబర్ కార్డు కలిగిన కార్మికుడు సాధారణ మరణం సంభవిస్తే ప్రభుత్వం ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల వరకు ఇన్సూరెన్స్ సాయం అందుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇన్సూరెన్స్ సేవలను ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఏశమేని గణేష్, కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు ఇంచార్జ్ బుర్ర మహేందర్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు ఖాతా వినయ్, ఓడల రాకేష్, క్యాషియర్ మాతంగి శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బిజనపల్లి మనోహర్, రైటర్ చౌదరి శివకుమార్, పొన్నాల వినయ్, బజరంగ్ తడాస్,జనగాంసంపత్, బోయిని రామచందర్,జనగాంరమేష్, జనగాం నరసింహులు, షేక్ సోను, మారంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వేతనాలు పెంపుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో ఐసీడీఎస్ డైరెక్టర్‌కు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా మార్చి 16 నుండి అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట బడిని వెంటనే నిర్ణయం చేయాలని కోరారు. మే నెలంతా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సెలవులు అమలు చేయాలని పేర్కొన్నారు.

# ముంచుకొస్తున్న వంట గ్యాస్ గండం

## నెల రోజులకు మాత్రమే సరిపడ స్టాక్
## 32 కోట్ల కుటుంబాలపై ప్రభావం
## పశ్చిమాసియా సంక్షోభం ఎఫెక్ట్



అమృత్ తెలంగాణ న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటింట్లో మంట పుట్టించనున్నాయి. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వంటగ్యాస్ (ఎల్‌పిజి) సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 32 కోట్ల మంది ఎల్‌పిజి వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనుందని స్పష్టమవుతోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఎల్‌పిజి కొనుగోలుదారు అయిన భారత్, తన అవసరాల కోసం 90 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో అత్యధిక భాగం హోర్ముజ్ జలసంధి గుండానే రావాల్సి ఉండటంతో, ప్రస్తుతం అక్కడ రవాణా నిలిచిపోవడం భారత ఇంధన భద్రతకు పెను సవాలుగా మారిందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో కేవలం 30 రోజులకు సరిపడా గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయని ఓ అధికారి తెలిపారు. ఒకవేళ యుద్ధం కారణంగా సరఫరా చెయిన్ పునరుద్ధరణకు సమయం పడితే, వచ్చే నెల నుండే గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రమై కోట్లాది ఇళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి ఏర్పడవచ్చన్నారు. అమెరికా నుండి అత్యవసరంగా దిగుమతి చేసుకోవాలని భావించిన అక్కడి నుండి సరుకు చేరడానికి కనీసం 25 రోజులకు పైగా సమయం పడుతుంది. ఇది గల్ఫ్ దేశాల నుండి పట్టే ఒక వారం సమయం కంటే మూడు రెట్లు ఎక్కువ కావడమే కాకుండా, రవాణా ఖర్చులు కూడా విపరీతంగా పెరగనున్నాయి.

చమురు పరిస్థితి అంతంతే..

గ్యాస్‌తో పాటు చమురు లభ్యత పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. ప్రస్తుతం భారత్ వద్ద సుమారు 100 మిలియన్ బ్యారెళ్ల ముడిచమురు నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇవి స్టోరేజ్ ట్యాంకులు, భూగర్భ రిజర్వుల్లో, ఇండియాకు విదేశాల నుంచి వస్తున్న చమురు నౌకల్లో ఉన్నాయి. ఇవి కేవలం 40-45 రోజుల అవసరాలకు మాత్రమే సరిపోతాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం వాడే చమురులో దాదాపు 88 శాతాన్ని దిగుమతి చేసుకుంటోంది. పెట్రోల్, డీజిల్ తయారీకి అవసరమైన ముడి చమురులో 50 శాతానికిపైగా పశ్చిమాసియా దేశాల నుంచి వస్తుంది.

పారిశ్రామిక రంగం బెంబేలు..




కేఎల్ రాములు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిర్మల్ నిజాంబాద్ జిల్లాల బ్యూరో ఇంచార్జ్

పారిశ్రామిక అవసరాలకు వాడే ఎల్ఎన్‌జి సరఫరాలో ఇప్పటికే 50 శాతం వరకు కోత విధించినట్లు పెట్రోనెట్ ఎల్ఎన్‌జి ప్రకటించడం పారిశ్రామిక రంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ముడి చమురు నిల్వలు దాదాపు 8 వారాల వరకు ఉన్నప్పటికీ, సరఫరా పూర్తిగా నిలిచిపోతే ఇంధన రేషనింగ్ చేయాల్సిన గడ్డు పరిస్థితి తలెత్తవచ్చని ఆ వర్గాలు బెంబేలెత్తుతున్నాయి. ఇది రవాణా వ్యవస్థపై ప్రభావం చూపి, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటేలా చేసి ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే భారత ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ:..... విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



కేజీ:బీవీ పాఠశాలలో వంట సరుకులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్



విద్యార్థుల సమస్యలను వారిని అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా మార్చ్ 5 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ రాజు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలి

## 99 రోజుల ప్రణాళికలో భాగంగా మామడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.





పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

నిర్మల్ జిల్లా మార్చ్ 5 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కింద చేపట్టిన 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా, గురువారం ఉదయం మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో ఆసుపత్రులు, కార్యాలయాలు, వీధులు, అన్ని ప్రాంతాలలో పరిశుభ్రతను కొనసాగించాలని చెప్పారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని వివరించారు. ఆసుపత్రి ప్రాంగణం మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటే, చికిత్సల కొరకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ 38 వార్డులో డ్రైనేజీలను పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా మార్చ్ 5 అమృత్ తెలంగాణ నిర్మల్పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పలు వీధుల గుండా తిరుగుతూ, రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు. ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌళిక వసతులను కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను అన్ని వీధులలోకి తీసుకురావాలని వివరించారు. ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు. ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణంలో మహిళలకు పలు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం......



అవగాహన కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్



అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మార్చ్ 5 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలంలోని చించోలి--బి గ్రామంలో గల మహిళా ప్రాంగణంలో ఎంఎస్ఎంఈ (RAMP) ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి పథకం (PMEGP) పై అవగాహన కార్యక్రమం ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ సెంటర్ (EDC), నిర్మల్ ద్వారా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఖాఔజణజ విజయలక్ష్మి లు హాజరై PMEGP, PMFME పథకాలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. యువత ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. వ్యాపార అభివృద్ధి, వ్యాపార ప్రణాళిక మరియు ఎంటర్‌ప్రెన్యూర్షిప్ నైపుణ్యాలపై పాల్గొనేవారికి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో EDC మేనేజర్ శ్రీ అభినయ్ దీప్, అసిస్టెంట్ మేనేజర్ తేజేశ్వి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పై కేంద్రం విధించిన ఆంక్షలు సడలించాలి. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.







జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 05: జగిత్యాల అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లు వారి బాధ్యతలు నిర్వర్తించాలంటే గ్రామ ప్రజల సహకారం ముఖ్యమైనది గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత త్రాగునీరు వీధి దీపాలు తదితర ముఖ్య వసతులు సక్రమంగా అందించే విధంగా ప్రజాప్రతినిధులు ప్రాధాన్యం ఇవ్వాలి. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా త్రాగునీటి వృధాను అరికట్టాలి అని,చెత్త తో పాటే ఇవ్వడం వల్ల కరగదు అని అన్నారు.గ్రామాల్లో వేసవి సమయంలో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు చెట్ల పరిరక్షణకు ప్రాముఖ్యత ఇస్తూ నీటితడులు అందించాలి. ప్రతి వారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించి నిలువ నీటిని శుభ్రం చేయడం ద్వారా రోగాలు రాకుండా,దోమలు పెరగకుండా చూడవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం రూపొందించిన అంశాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ అధికారుల ద్వారా సమన్వయం చేసుకొని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తుందని తెలంగాణ రాష్ట్రానికి 40 శాతం ఇస్తుందని హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే మనకు వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్చి కఠిన నిబంధనలు అమలు చేయడం వల్ల రాష్ట్రాలకు ఇబ్బందిగా మారిందని అట్టి నిబంధనలను సడలించాలని ఈ సందర్భంగా కోరారు

# తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కుమారుడుని పెళ్లికి హాజరైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి మరియు కౌన్సిలర్ అంబకంటి అశోక్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శంషాబాద్ లోని GMR Arena ఫంక్షన్ హాల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుని వివాహ వేడుక కు హాజరైన అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్ దుబే డెక్కన్ క్రానికల్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు

## మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేకల భానోదయ కూతురు కుమారి డాక్టర్ రవళి పోస్ట్ గ్రాడ్యుయేషన్ (PG)లో పల్మనాలజి విభాగంలో సీటు సాధించినందుకు సంతోషిస్తున్నాం ఆదిలాబాద్ జిల్లా మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్





సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేకల భానోదయ కూతురు కుమారి డాక్టర్ రవళి పోస్ట్ గ్రాడ్యుయేషన్ (PG)లో పల్మనాలజి విభాగంలో సీటు సాధించినందుకు సంతోషిస్తున్నాంఆదిలాబాద్ లిజిల్లా మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ చదువుతూనే అన్ని వస్తాయి అని తెలిపారు కుమారి డాక్టర్ రవళి అమ్మా నాన్న లను కూడా సన్మానించడం జరిగింది. అలాగే డాక్టర్ ఉడుగు స్వామి గ్రామం దేవాపూర్ మండలం తలమడుగు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో జనరల్ మెడిసిన్ విభాగంలో సీటు సాధించినందుకు అభినందనలు తెలియజేయడం జరిగింది. డాక్టర్ స్వామి ని ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ కుమారి డాక్టర్ రవళి ని మరియు డాక్టర్ ఉడుగు స్వామి ని అభినందించి, బడుగు బలహీనవర్గాల కు సేవలు అందించాలని సూచించారు. మన మాల జాతి అభ్యున్నతి కొరకు పాటుపడాలని కోరడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అందుపుచ్చుకొని వెనుకబడిన మన వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరడం జరిగింది. డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ,ఆపదలో ఉన్న వారిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లన్న జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న , మాజీ అధ్యక్షులు సూరం భగవాండ్లు సీనియర్ నాయకులు సింగరి అశోక్ , సీనియర్ నాయకులు (SO) నర్సయ్య అసోసియేట్ అధ్యక్షులు రాళ్ళబండి శంకర్ ముచ్చ రఘు దాసరి బాబన్న , ఉపాధ్యక్షులు ఏర సుధీర్ ,బోండ్ల వెంకటస్వామి ఉపాధ్యక్షులు తొగరి ప్రకాష్ చిలుక పొచ్చన్న మరియు మేకల పోతురాజు, మేకల భాస్కర్, మేకలశివకుమార్,ఎంబడిసంతోష్ కుమార్ , రాళ్ళబండి సృజన్ పాల్గొన్నారు..

# గోదావరి పుష్కర ఘాట్లను సందర్శించిన మెట్ పల్లి డి.ఎస్.పి





కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చ్ 5 2027 సం.లో జరగబోవు గోదావరి పుష్కరాల కోసం ఈ రోజున మెట్పల్లి డి.ఎస్.పి ఏ రాములు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి కొండాపూర్ , ఎర్దండి,మూలరాంపూర్, భర్దిపూర్ , వేములకుర్తి గ్రామాల్లో గల గోదావరి పుష్కర ఘాట్లను సందర్శించడం జరిగినది. డీఎస్పీ తో పాటుగా ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్ , ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ గార్లు గోదావరి పుష్కర ఘాట్లను సందర్శించినారు. ఇట్టి

# ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన అమృతం!

## సి.వి. రమణ రెడ్డి 9440381697




ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి ఒడిలో దాగి ఉన్న అరుదైన సంపదలకు నిలయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామం అనగానే అందరికీ గుర్తొచ్చేది అక్కడి నాణ్యమైన తెల్ల కళ్ళు. దశాబ్దాలుగా ఈ ప్రాంతం కల్లు ఉత్పత్తికి ప్రసిద్ధి చెంది, జిల్లా వ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఇక్కడి నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు తాటి చెట్లు ఏపుగా పెరగడానికి ఎంతగానో సహకరిస్తూ ఉంటాయి. ఇక్కడి చెట్ల నుండి లభించే కల్లు అత్యంత స్వచ్ఛంగా, చిక్కగా ఉండటం వల్ల దీనికి తెల్ల కళ్ళు అని పేరు. కేవలం పానీయంగానే కాకుండా, ఈ ప్రాంత సంస్కృతిలో, జీవనశైలిలో ఇది ఒక అవిభాజ్య భాగంగా మారింది. సుంకిడి కల్లుకు ఉన్న డిమాండ్ చూస్తుంటే, అది ఒక సాధారణ పానీయం కంటే ఒక బ్రాండ్‌గా ఎదిగిందని చెప్పాలి. ఈ గ్రామం చుట్టుపక్కల ఉన్న పచ్చని ప్రకృతి వృత్తికి కావాల్సిన అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తోంది.

సుంకిడి తెల్ల కళ్ళు అంత ఫేమస్ కావడానికి ప్రధాన కారణం దానిలోని స్వచ్ఛత, అద్భుతమైన రుచి. ఎలాంటి కల్తీలు లేకుండా, నేరుగా చెట్టు నుండి సేకరించిన తాజా కల్లును అందించడం ఇక్కడి కార్మికుల ప్రత్యేకత. ఉదయాన్నే సేకరించే "నీరా" ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శరీరానికి చలవను ఇస్తుందని నమ్ముతారు. ఈ కల్లులో ఉండే సహజసిద్ధమైన తీపి మరియు ఘాటు పానీయ ప్రియులను ప్రతి ఏటా విశేషంగా ఆకర్షిస్తాయి. చుట్టుపక్కల మండలాల నుండే కాకుండా, పొరుగున ఉన్న మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుండి ప్రజలు వస్తారు. నాణ్యత విషయంలో రాజీ పడకపోవడమే సుంకిడి గ్రామాన్ని కల్లు ఉత్పత్తిలో నేడు అగ్రస్థానంలో నిలబెట్టింది. రసాయన రహితంగా లభించే ఈ పానీయం వేసవి తాపాన్ని తగ్గించడంలో ఒక దివ్యౌషధంలా పనిచేస్తుందని అంటారు. శరీరానికి అవసరమైన పోషక విలువలు కూడా ఈ స్వచ్ఛమైన తెల్ల కల్లులో పుష్కలంగా లభిస్తాయని ప్రజల నమ్మకం.

వృత్తి కేవలం పానీయ సరఫరాకే పరిమితం కాకుండా, వందలాది గీత కార్మికుల కుటుంబాలకు జీవనాధారం. తాతల కాలం నాటి నుండి వారసత్వంగా వస్తున్న వృత్తిని నమ్ముకుని ఎందరో తమ జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రతి ఏటా కల్లు సీజన్ ప్రారంభం కాగానే సుంకిడి గ్రామం కొత్త కలతో, పండగ వాతావరణంతో కళకళలాడుతుంది. ప్రమాదకరమైన ఎత్తులో ఉండే తాటి చెట్లను ఎక్కి, ప్రాణాలకు తెగించి కల్లును సేకరించే శ్రమ దీని వెనుక ఉంది. గీత కార్మికులు పడే కష్టం వల్లనే సుంకిడి తెల్ల కళ్ళు అనే పేరు జిల్లా సరిహద్దులు దాటి మరీ విస్తరించింది. ప్రభుత్వ పరంగా అందుతున్న ప్రోత్సాహకాలు మరియు భీమా సౌకర్యాలు వారి ఆత్మస్థైర్యాన్ని కొంత మేర పెంచుతున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ కుటీర పరిశ్రమ వంటి ప్రాచీన వృత్తి కీలక పాత్ర పోషిస్తోంది. శ్రమను నమ్ముకున్న గీత కార్మికులు తమ వృత్తిని ఒక గౌరవప్రదమైన జీవన మార్గంగా ఎంచుకుని ముందుకు సాగుతున్నారు.


మారుతున్న కాలంతో పాటు సంప్రదాయ వృత్తిని మరియు తాటి వనాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. అడవుల నరికివేత మరియు ఆధునిక అలవాట్ల వల్ల తాటి వనాలు క్రమంగా తగ్గిపోకుండా పర్యావరణ చర్యలు చేపట్టాలి. సుంకిడి కల్లుకు ఉన్న క్రేజ్‌ను గమనించి, దీన్ని శాస్త్రీయంగా నిల్వ చేసే పద్ధతులను ప్రభుత్వం మెరుగుపరచాలి. మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తే గీత కార్మికులకు మరింత లాభదాయకమైన ధర లభించే అవకాశం మెండుగా ఉంది. పర్యాటక పరంగా కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే, మన దేశీ సంస్కృతి ప్రపంచానికి మరింతగా పరిచయం అవుతుంది. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన తెల్లటి తీర్థం తన ఉనికిని కోల్పోకుండా చూసుకోవడం పాలకుల బాధ్యత. సుంకిడి తెల్ల కళ్ళు కేవలం ఒక పానీయం మాత్రమే కాదు, అది ఆదిలాబాద్ జిల్లా అస్తిత్వానికి ఒక నిదర్శనం. భావి తరాలకు సహజ సిద్ధమైన వనరులను అందించేందుకు మనం నేటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయాలి.

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.


ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!



ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా. తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను. ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి

ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను. అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది. అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది. చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com